## బాజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి: మంత్రి కేటీఆర్

సిరికొండ, అక్టోబర్ 17: బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సూచించారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డిని పరామర్శించేందుకు మంగళవారం సిరిసిల్ల నుంచి బాల్కొండ మండలం వేల్పూర్‌కు వెళుతుండగా మార్గమధ్యంలో మండలంలోని చీమన్‌పల్లి వద్ద ఆగి స్థానిక యువకులతో కొద్దిసేపు ముచ్చటించారు. రూరల్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఎంతో అభివృద్ధి చేశారని, ఆయనను మరోసారి అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమం లో సర్పంచ్ క్యాతం పద్మ శివారెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బుక రాజు, బీఆర్ఎస్ యువజన మండల అధ్యక్షుడు చిగురు శ్రీనివాస్, నాగపురం రాజేందర్, శనిగరం నాగరాజు, ఆకుల లింగారెడ్డి, రేండ్ల సుదర్శన్, సత్యం, చిరంజీవి పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి నమోస్తుతే..





దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జగన్మాతను మంగళవారం చంద్రఘంట, అన్నపూర్ణాదేవి, గాయత్రీదేవీగా అలంకరించి పూజలు చేశారు. లేత రంగు వస్త్రాలు, కొబ్బరిఅన్నం, దద్దోజనం నివేదించారు. నగరంలోని ఎల్లమ్మగుట్ట మండపంలో కుంకుమ పూజలు చేశారు. చిన్నారి భవానీ ప్రదర్శించిన నృత్యం భక్తులను ఆకట్టుకున్నది.

–నిజామాబాద్ కల్చరల్, అక్టోబర్ 17

# బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో సంక్షేమానికి పెద్దపీట

- అభివృద్ధి కొనసాగాలంటే వేముల ప్రశాంత్‌రెడ్డి గెలవాలి
- పార్టీ రాష్ట్ర నాయకుడు కోటపాటి నర్సింహానాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కోటపాటి నర్సింహానాయుడు

కమ్మర్‌పల్లి, అక్టోబర్ 17: బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో సంక్షేమానికి పెద్ద పీట వేసిందని పార్టీ రాష్ట్ర నాయకుడు కోటపాటి నర్సింహానాయుడు అన్నారు. మంగళవారం ఆయన కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్, రైతు బంధు సమితి మండల కో–ఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని 93 లక్షల మందికి రూ.5 లక్షల ప్రమాద బీమా పథకం పేదలకు కష్ట కాలంలో ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు.93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పథకం పేదలపై కేసీఆర్‌కు ఉన్న ప్రేమకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇలా ఎన్నో సంక్షేమ పథకాల కొనసాగింపు, పెంపు, కొత్త సంక్షేమ పథకాలతో కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. ఓటుకు నోటు కేసులో ఉన్న రేవంత్ రెడ్డి, తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయకుండా పారిపోయిన కిషన్ రెడ్డి పార్టీలు ఒక వైపు... తెలంగాణను తెచ్చి దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపిన కేసీఆర్ మరో వైపు ఉన్నారన్నారు. బాల్కొండ నియోజక వర్గంలో రోజుకో పార్టీ మారే నాయకుడు ఒక వైపు..23 ఏండ్లుగా ఉద్యమ నాయకుడిని, ఉద్యమ పార్టీని వీడక బాల్కొండను మరో సిరిసిల్ల, గజ్వేల్‌లా తీర్చిదిద్దుతూ పోతున్న వేముల ప్రశాంత్ రెడ్డి మరో వైపు ఉన్నారన్నారు. ప్రజలు ఈ విషయాలన్నింటినీ గమనించాలని కోరారు. రుణమాఫీపై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. సమావేశంలో పార్టీ నాయకులు మైలారం సుధాకర్, గడ్డం స్వామి, బద్దం రాజ శేఖర్, చితం గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబురాలు

నిజామాబాద్ కల్చరల్, అక్టోబర్ 17 : నగరంలో మంగళవారం నానబియ్యం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. నానేసిన బియ్యం, ద్రాక్షపండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ గాయత్రీ ధార్మిక వేదిక కార్యదర్శి అరుణ మాట్లాడుతూ బతుకునిచ్చే తల్లి బతుకమ్మ అని అన్నారు.

**నేడు అట్ల బతుకమ్మ**

ఐదోరోజైన బుధవారం అట్ల బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తారు. అట్లను నైవేద్యంగా సమర్పిస్తారు. కిషన్‌గంజ్, సుభాష్‌నగర్, మారుతీనగర్, వినాయక్‌నగర్ తదితర ప్రాంతాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



నానబియ్యం బతుకమ్మలు

## పండుగకు ఊళ్లకు వెళ్లేవారు జాగ్రతలు పాటించాలి: సీపీ

నిజామాబాద్ క్రైం, అక్టోబర్ 17: దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా ఊళ్లకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలని సీపీ కల్మేశ్వర్ ఒక ప్రకటనలో సూచించారు. ఇండ్లల్లో విలువైన వస్తువులు ఉంచొద్దని, ఊరికి వెళ్లేటప్పుడు పోలీసుల తోపాటు పొరుగువారికి సమాచారం అందించాలని సూచించారు. ప్రతి కాలనీలో గస్తీ దళాలను ఏర్పాటు చేసుకొని అనుమానితులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

## బెల్టు షాపులపై దాడి

బోధన్ రూరల్, అక్టోబర్ 17: బోధన్ మండలంలోని అమ్దాపూర్, ఊట్‌పల్లి, పెంటాకుర్దు గ్రామాల్లో రూరల్ పోలీసులు సోమవారం రాత్రి దాడులు నిర్వహించారు. బెల్టు షాపుల నిర్వాహకులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై నాగ్‌నాథ్ తెలిపారు. ఈ దాడుల్లో మద్యం సీసాలను సీజ్ చేశామన్నారు. స్థానికుల సమాచారం మేరకు గ్రామాల్లో దాడులు చేస్తున్నామని తెలిపారు.

**నవీపేట మండలంలో..**

నవీపేట, అక్టోబర్ 17: నవీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపూర్ పోతంగల్ గ్రామాల్లో నడుపుతున్న బెల్టు షాపులపై సోమవారం రాత్రి ఎస్సై యాదగిరిగౌడ్ అధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. మల్కాపూర్ బెల్టు షాపు నుంచి 27 బీరుబాటిళ్లు, 15 క్వాటర్లు, పోతంగల్ షాపు నుంచి 3 బీర్లు, 5 క్వాటర్లను స్వాధీనం చేసుకొని నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా మద్యం దుకాణాలను నడిపిస్తున్న నిర్వాహకులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలి**

ఎడపల్లి, అక్టోబర్ 17: బెల్టు షాపుల పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకుడు గుమ్ముల గంగాధర్ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో యథేచ్ఛగా బెల్టు షాపులు నడుపుతున్నారని, దీంతో మద్యం ప్రియులు తాగి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. సమావేశంలో మల్లేశ్, నారాయణ. సుదర్శన్, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

బాల్కొండ, అక్టోబర్ 17: బాల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బోడేపల్లి బ్రిడ్జి వద్ద ఎస్సై గోపి ఆధ్వర్యంలో మంగళవారం విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడుపాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. తనిఖీల్లో ఏఎస్సై శంకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్‌స్టేషన్ల పరిశీలన

బాల్కొండ, అక్టోబర్ 17 : బాల్కొండ నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్లను అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా మంగళవారం పరిశీలించారు. మండలంలోని కిసాన్‌నగర్, బస్సాపూర్, ఇత్వార్‌పేట్, నాగపూర్, జలాల్‌పూర్ గ్రామాలో పర్యటించారు. పోలింగ్ స్టేషన్లను పరిశీలించి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో సంతోష్‌కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్ వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# సిద్ధులగుట్టపై పల్లకీ సేవ

**పాదయాత్రగా చేరుకున్న దుర్గామాత స్వాములు**



సిద్ధులగుట్టపై అమ్మవారి పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు, స్వాములు

ఆర్మూర్, అక్టోబర్17: మండలంలోని చేపూర్ గ్రామానికి చెందిన దుర్గామాత స్వాములు పాదయాత్రగా అమ్మవారి పల్లకీ సేవతో మంగళవారం ఆర్మూర్ నవనాథ సిద్ధులగుట్టకు చేరుకున్నారు. సుమారు రెండు వందల మంది భక్తులు బాల్కొండ మండలం జలాల్‌పూర్‌లో గంగస్నానం చేసి అక్కడి నుంచి పాదయాత్రగా సిద్ధుల గుట్టకు చేరుకున్నారు. వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి ఒడి బియ్యం పోసి వస్త్రాలను సమర్పించారు. అనంతరం శివాలయంలో అభిషేకం నిర్వహించి పాదయాత్రగా చేపూర్‌కు తరలివెళ్లారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భార త్‌గ్యాస్ సుమన్, పీసీ గంగారెడ్డి, బొబిడె గంగాకిషన్, మీనా చందు, నక్కల లక్ష్మణ్, కొడిగెల మల్లయ్య, చిన్నారెడ్డి, అయ్యప్ప శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రైఫిల్ షూటింగ్‌లో ఎస్సెస్సార్ విద్యార్థుల ప్రతిభ

ఖలీల్‌వాడి, అక్టోబర్ 17 : జిల్లాకేంద్రంలోని ఎస్సెస్సార్ డిస్కవరీ పాఠశాల విద్యార్థులు సీబీఎస్‌ఈ సౌత్‌జోన్ రైఫిల్ షూటింగ్ టోర్నమెంట్ అండర్–14, 17 విభాగాల్లో ప్రతిభ కనబర్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలులోని నెక్స్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన పోటీల్లో బంగారు పతకాలు సాధించారని, దీంతోపాటు జాతీయస్థాయికి ఎంపికైనట్లు ఎస్సెస్సార్ పాఠశాల యాజమాన్యం తెలిపింది.




ఎంపికైన విద్యార్థులతో యాజమాన్యం



ఆర్మూర్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఖాందేశ్ శ్రీనివాస్ ఇటీవల ఆర్మూర్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఖాందేశ్ శ్రీనివాస్, ఆయన సతీమణి న్యాయవాది ఖాందేశ్ సంగీత మంగళవారం జిల్లా న్యాయమూర్తి సునీత కుంచాలను మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. నిజామాబాద్ ఉమెన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బంటు వసంత్ ఉన్నారు.

– ఆర్మూర్, అక్టోబర్ 17

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist.Nizamabad agreed to accord Loan to **Borrower: Naroju Kranthi Kumar S/o. Late Rama Swamy,** Age 37 Yrs, Occ:Business, R/o.H.No.6-17-114, Ambedkar Colony, Nizamabad mortgage of the schedule referred property of **Naroju Kranthi Kumar & Naroju Ravi Teja** (Co-Borrowers) The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.. Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

All that the existing R.C.C. roofed house with Open place bearing Old Municipal no. 6-17-66/1, and New Municipal No.6-17-114 (Assessment No.1046014306) admeasuring total area 150.67 Sq.Yds or 125.97 Sq.Mtrs out of which RCC Roofed Plinth area 1079.00 Sq.fts situated at Ambedkar Colony, Nizamabad within the limits of Municipal Corporation, Nizamabad, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad and Regn.Dist (Subject matter to the Regd.Gift Deed Doct No.4010/2008 Dt.04.07.2008 and Regd. Rectification Deed Doct No.7067/2022 Dtd.05.07.2022 SRO Nizamabad)

**Bounded as below : North :** House of Abdul Azeez, **South:** Road, **East:** House of Sathaiah Chary **West:** Road

**Sd/- R.JAGADISHWER RAO**, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad agreed to accord Loan to **Kottur Praveen S/o. Kottur Ramesh,** Aged 40 yrs, Occ: Business, R/o. H.No11-93, Venkateshwara Colony, Mamidipally Village, Armoor Mandal, Nizamabad Dist (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.. Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The Existing RCC Roofed House bearing Mpl.D.No.11-93 (Part) (Assessment No. 1126103526), constructed in Plot No.9 (Part) in Sy.No.59 admeasuring total site area 24'-6" X29-9"=728.87 Sq.fts or 80.98 Sq.Yds or 67.71 Sq.Mtrs out of which RCC Roofed built up area 669.37 Sq.fts situated at Mamidipally Village of Armoor Mandal, Nizamabad District, Now merged in Municipality, Armoor, under the Jurisdiction of Regn.Sub Dist. Armoor, Dist. Regn.Nizamabad (Subject matter of the Regd.Gift (Settlement) Deed Document No.4744/2023 Dt.25.07.2023 SRO Armoor)

**As bounded by : North :** Part of Open Place in H.No.11-93 /(Part) in Plot No.9 (Part) in Sy No.59 of Donee and 30'-0" wide road **South:** House in Plot No.8 of Sri M.Nagaraju S/o. Rajanna **East:** Part of Open place in H.no.11-93 (Part) in Plot No.9 (Part) in Sy No.59 of Donee **West:** House No.11-93 (Part) of Gatadi Rajesh

**Sd/- R.JAGADISHWER RAO**, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad agreed to accord Loan to Borrower: **Syed Shadulla S/o Syed Hayder Ali,** R/o H.No.11-1-1243, Chandra Shekar Colony, Nizamabad mortgage of the schedule referred property of **Safiya Begum.** The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property..
Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

All that the existing RCC roofed house bearing Mpl. No.11-1-777/1 (Assessment No. 1046022116), admeasuring 100.00 Sq.Yds or 83.61 Sq.Mtrs, situated in Ward No.11, Block No.1 at Chandra Shekar Nagar colony, Nizamabad within the limits of Municipal Corporation, Nizamabad, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Sale Deed Doct No.5966/2010 Dt.28.07.2010, SRO Nizamabad].

**Bounded by : North:** Road, **South :** House of Neighbour's, **East :** House of Smt Govindamma **West :** House of Smt Kavitha

**Sd/- R.JAGADISHWER RAO**, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.